**W.E.F. 2016-17**

## Second Language - Telugu / Hindi / Urdu / Sanskrit

(Common for All UG Programs)

I Year - I Semister

### తెలుగు పేపర్ – I

I. ప్రాచీన కవిత్వం

1. నన్నయ – గంగాశంతనుల కథ

   ఆంధ్ర మహాభారతం – ఆదిపర్వం – నాల్గవ ఆశ్వాసం (120–135)

   "నరవరుడగు శంతనునకు" నుండి "దివ్యభూషణాలంకృత" వరకు

2. తిక్కన – మూషిక మార్జాల వృత్తాంతం

   ఆంధ్ర మహాభారతం – శాంతిపర్వం – మూడవ ఆశ్వాసం

   "అడవిలో నొకమర్రి ......" నుండి "సౌఖ్యమున్ బొందెన్" వరకు

**II. ఆధునిక కవిత్వం**

1. గరిమెళ్ళ సత్యనారాయణ – మాకొద్దీ తెల్లదొరతనము
2. శ్రీశ్రీ – దేశచరిత్రలు

**III. కథానికలు**

1. వేంపల్లి అబ్దుల్ ఖాదర్ – బిడ్డలు
2. కొలకలూరి ఇనాక్ – ఆకలి

**IV. వ్యాకరణం**

1. సంధులు – సవర్ణదీర్ఘ, గుణ, వృద్ధి, యణాదేశ, త్రిక, గ.స.డ.ద.వా.దేశ. రుగాగమ, టుగాగమ, ఆమ్రేడిత, అత్వ, ఇత్వ, ఉత్వ.
2. సమాసాలు – తత్పురుష, కర్మధారయ, ద్వంద్వ, ద్విగు, బహువ్రీహి మొదలైనవి
3. అక్షర దోషాలు – దోషాలు సరిదిద్ది సాధు రూపాలు రాయాలి.

Telugu BOS chair-person

# SRI VENKATESWARA UNIVERSITY, TIRUPATI

Model Question Paper : I Semester

I B.A / B.Com. / B.Sc Degree Course :: 2016-17

**Part I (B) : General Telugu**

Time : 3 Hrs | Max. Marks : 75

## పార్ట్-ఎ

**ఈ క్రింది వాటిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి 5×5=25మా**

**అందులో 3 మరియు 4 ప్రశ్నలకు ఒకదానిలో ఒక్కొక్కటి చొప్పున తప్పని సరిగా జవాబు వ్రాయవలెను.**

1. వసిష్ఠుడు అష్టవసువులను శపించిన విధం తెల్పండి.
2. ఫలిత – రోమశుల మధ్య జరిగిన సంవాదమును రాయండి.
3. ఈ క్రింది వాటిలో ఒకదానికి సందర్భసహిత వాక్యాన్ని రాయండి

   ఎ. ఇష్టమున పరిగ్రహింపు నన్ను

   బి. నీ వలన నేను బ్రతికితి.
4. ఈ క్రింది వాటిలో ఒకదానికి సందర్భసహిత వాక్యం రాయండి

   ఎ. దొరల గుండెలలోన దడ దడ పుట్టింది

   బి. గతమంతా తడిసె రక్తమున
5. 'మా కొద్దీ తెల్లదొరతనము' ఆధారంగా గరిమెళ్ళ వారి దేశభక్తిని వివరించండి.
6. దేశ చరిత్రలు ఆధారంగా శ్రీశ్రీ అభ్యుదయ దృక్పథాన్ని వివరించండి.
7. బిడ్డలు కథలో విద్యాసాగర్ వృత్తాంతము తెల్పండి.
8. ఆకలి బాధను ఇనాక్ వర్ణించిన విధానము ఎట్టిది

## పార్ట్-బి

1. **ఈ క్రింది వానిలో ఒకదానికి సమగ్ర వ్యాఖ్యలు రాయండి 1×10=10మా**

అ. గంగ నిజాంగ దీప్తు లెసగం జనుదెంచి లతాంగి సంగతో
త్తుంగ పయోధర ద్వితయ తోయరుహాయత చారునేత్ర ది
వ్యాంగనయై ప్రతీప వసుధాధిప శాల విశాల దక్షిణో
త్యంగము నందు మన్మథవశంబున నుండె గరంబు లీలతోన్

ఆ. అనఘు భయంబు నొందుటిది యారయ బేలదనంబు నెమ్మయై
మును నను నమ్మి చెంది భయో మోక్షణముం గని నాకు జాల మే
లొనరగ జేసి తీవు దుది నుల్లమునందగ విశ్వసింప కి
ట్లునికి సుఖంచె? నాదు సిరి కుకుత్తుండ వయ్యెదు రమ్ము ప్రీతితోన్

2. గంగాశంతనుల కథ ఆధారంగా నన్నయ కవితా రీతులు వర్ణించండి 10 మార్కులు

(లేదా)

మూషిక మార్జాల వృత్తాంతాన్ని వివరించండి.

3. గత చరిత్ర సారాన్ని శ్రీశ్రీ విశ్లేషించిన విధానాన్ని రాయండి 10 మార్కులు

(లేదా)

తెల్లదొరలు భారతీయులకు చేసిన ద్రోహాన్ని వివరించండి.

4. బిడ్డలు కథ ఆధారంగా మానవ సంబంధాలు ఏ విధంగా మాయమవుతున్నాయో వివరించండి 10 మార్కులు

(లేదా)

చిన్ని కుటుంబ పరిస్థితులు వివరించండి

5. ఐదు సంస్కృత సంధులను సోదాహరణంగా వివరించండి 10 మార్కులు

(లేదా)

**అ. ఈ క్రింది వాటికి విగ్రహ వాక్యాన్ని రాసి, సమాసాన్ని రాయండి** **$2\frac{1}{2}\times2=5$మా**

1. చరణ కమలము
2. పొదరిల్లు

**ఆ. ఈ క్రింది తప్పులను సరిదిద్దండి** **$5\times1=5$మా**

1. వుంగరము
2. యెండ
3. దర్మరాజు
4. మ్రగము
5. మూసికము

# బి.ఏ., బి.కాం., బి.యస్.సి., డిగ్రీ ప్రథమ సంవత్సరం

## ద్వితీయభాష-తెలుగు పాఠ్యప్రణాళిక- W.E.F. 2016-17

## సెమిస్టర్ - II

---

**I ప్రాచీన కవిత్వం**

అ) ధూర్జటి - సాయుజ్యము

శ్రీకాళహస్తి మాహాత్మ్యము - ద్వితీయాశ్వాసం (109-139)

త్రేతాంబుననొక్క... నుండి పన్నగంబు... వరకు

ఆ) చేమకూర వెంకటకవి - సుభద్రా పరిణయం

విజయ విలాసం - 3వ ఆశ్వాసం (93-139)

"తనయుని పెండ్లికేగ వలె ధాత్రికి" నుండి

"అటులఁదేరెక్కి దంపతులరుగ" వరకు

**II ఆధునిక కవిత్వం**

(అ) జాషువా - ఫిరదౌసి లేఖ ('ఆ సులతాను...' నుండి 'అనుచు విలిఖించె...' పద్యము వరకు)

(ఆ) గెద్దాపు సత్యం - 'చెట్టు' ఖండిక 1 నుండి 25 పద్యాలు

('శ్రీవిధానమ! ....' నుండి 'స్వావలంబన...' పద్యం వరకు)

(కవితావైజయంతి పద్యసంకలనం నుండి)

**III కథానికలు**

(అ) కేతు విశ్వనాథరెడ్డి - నమ్ముకున్న నేల

(ఆ) శీలా సుభద్రాదేవి - మార్పు వెనుక మనిషి

**IV & V నవల**

డాక్టర్ వి.ఆర్. రాసాని - బతుకాట

---------

Telugu BoS chairperson.

1) NBllu 13/12/16

2) K ...

3) M. ... 13/12/16

# SRI VENKATESWARA UNIVERSITY, TIRUPATI

## Model Question Paper Semester II

I B.A., / B.Com., / B.Sc., Degree Course from 2016 - 17

### General Telugu

**Time : 3 Hours** **Max. Marks : 75**

---

### Part - A

**క్రిందివాటిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి** **5x 5 = 25 మార్కులు**

**అందులో 3, 4 ప్రశ్నలకు ఒకదానిలో ఒక్కొక్కటి చొప్పున తప్పనిసరిగా జవాబివ్వండి**

1. 'సాయుజ్యం' పాఠ్యభాగం ఆధారంగా హస్తి భక్తితత్పరతను వివరించండి.
2. 'సుభద్రా పరిణయం' పాఠ్యభాగం ఆధారంగా తెలుగువారి వివాహ వేడుకలను వివరించండి.
3. క్రిందివాటిలో ఒకదానికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి

   (అ) నాది వృథా జన్మగాదె!

   (ఆ) అంతిపురమున ఉత్సవంబయ్యెనపుడు
4. క్రిందివాటిలో ఒకదానికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి

   (అ) పండితులేమి చెప్పిరో

   (ఆ) గాయక వతంసమౌట నిక్కంబుగాదె
5. 'నమ్ముకున్ననేల' ఆధారంగా రాయలసీమ కరువును వివరించండి.
6. 'మార్పు వెనుక మనిషి' లో కోనసీమ వర్ణన.
7. 'బతుకాట' నవలలో చిత్రింపబడిన సామాజిక పరిస్థితులు.
8. 'చెట్టు' సారాంశాన్ని సంక్షిప్తంగా వివరించండి.

### Part - B

1. క్రిందివానిలో ఒకదానికి సమగ్ర వ్యాఖ్య రాయండి **1×10=10 మార్కులు**

   ఉదయగ్రావము పానవట్ట, మభిషేకోద ప్రవాహంబు వా
   ర్ధి, దరీ ధ్వాంతము ధూపధూమము, జ్వలదీపప్రభారాజి కౌ
   ముది, తారా నివహంబు లర్పిత సుమంబుల్గా దమోదూర సౌ
   ఖ్యదమై శీతగభస్తి బింబ శివలింగంబొప్పె బ్రాచీదిశన్

   (లేదా)

చెక్కెర వింటిరాజు నెకసెక్కెము లాడఁగ జాలు నెక్కుడుం
జక్కఁదనంబు గల్గు నెఱి సాహస పుం గొమరుండు మ్రొక్కఁగా
నక్కునఁ జేర్చి మేనిమిరి యౌదల మూర్కొని చొక్కుచుండె లో
నెక్కొను వేడ్క నిక్కు చెవి నీలని నెక్కు వజీరుఁడయ్యెడన్

2. 'సాయుజ్యము' ఆధారంగా ధూర్జటి కవితా వైభవము

(లేదా)

శివపూజలో సర్పము, ఏనుగు పూనిన పగను వివరించండి. 1×10=10

3. 'సుభద్రా పరిణయము' వృత్తాంతాన్ని వివరించండి

(లేదా)

చేమకూర ప్రతిపద్యచమత్కృతిని వివరించండి. 1×10=10

4. "ఫిరదౌసిలేఖ"లోని విశేషాలను తెలిపి దాని పర్యవసానాన్ని వివరించండి

(లేదా)

చెట్టు గొప్పదనాన్ని గెద్దాపు సత్యం ఏవిధంగా వర్ణించారు? 1×10=10

5. బతుకాట నవలలో సాంస్కృతిక విశేషాలను వివరించండి

(లేదా)

బతుకాట నవలలోని ప్రధాన పాత్రలను వివరించండి? 1×10=10

## Second Language - Telugu / Hindi / Urdu / Sanskrit

(Common for All UG Programs)

II Year - III Semister - W.E.F.2016-17

### తెలుగు పేపర్ - III

**I. ప్రాచీన కవిత్వం**

**1. పోతన** - వామనావతారం

ఆంధ్ర మహాభారతం - ఎనిమిదవ స్కంధం (582 - 621)

"కులమున్ రాజ్యము" నుండి "రవిబింబంబుపమింప" వరకు

**2. శ్రీకృష్ణదేవరాయలు** - ఆముక్త మాల్యద - ప్రథమాశ్వాసం (12 - 44)

'నీలమేఘముడాలు డీలు' నుండి

'ప్రబల రాజాధిరాజ వీరప్రతాప' వరకు

**II. ఆధునిక కవిత్వం**

1. పింగళి, కాటూరి - సౌందర నందము నుండి ధర్మసంవాదము

'అల్లన విల్చి....' నుండి 'అసద్రుశంమగు' వరకు

2. శ్రీ రాయప్రోలు సుబ్బారావు - 'ఆంధ్ర వైభవం'

'ఆంధ్రావళి' లో తెలుగుతల్లి, ప్రభోదం ఖండికలు

'శ్రీకాకుళస్వామి నుండి' ఉండే సీసపద్యాలు

'అమరావతి పట్టణమున' నుండి ఉండే సీసపద్యాలు

**III. నాటకం**

డా. కందిమళ్ళ సాంబశివరావు - 'వరుడు' - సాంఘిక నాటకం

**IV. వ్యాకరణము**

1. ఛందస్సు - ఉత్పలమాల, చంపకమాల, మత్తేభము, శార్దూలము, కందము, తేటగీతి, ఆటవెలది

2. అలంకారాలు - ఉపమ, రూపక, ఉత్ప్రేక్ష, స్వభావోక్తి, అతిశయోక్తి, అర్థాంతరన్యాసం, దుష్టాంతం

**SRI VENKATESWARA UNIVERSITY, TIRUPATI**

**Model Question Paper Semester III**

II B.A., / B.Com., / B.Sc., Degree Course from 2016 - 17

**General Telugu**

**Time : 3 Hours** **Max. Marks : 75**

**Part - A**

క్రిందివాటిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి 5x 5 = 25 మార్కులు

అందులో 3, 4 ప్రశ్నలకు ఒకదానిలో ఒక్కొక్కటి చొప్పున తప్పనిసరిగా జవాబివ్వండి

1. వామనుడు విశ్వరూపమును పొందిన విధమెట్టిది?
2. రాయలవారి స్వప్న ఫలితాన్ని పండితులు ఏ విధంగా విశ్లేషించారు?
3. క్రిందివాటిలో ఒకదానికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి
   (అ) శీఘ్రకాలంబునఁ బదభ్రష్టుండవు కమ్ము
   (ఆ) అతిపుణ్యుడుపుట్టె సజ్జనావన పరుడై
4. క్రిందివాటిలో ఒకదానికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి
   (అ) ప్రేమమ్ము లేమికన్న నిప్పచ్చరము వేఱుకలదే?
   (ఆ) చల్లుదాంధ్ర లోకమున నక్షతలు నేడు.
5. నందుడు గౌతమునకు వివరించిన ప్రేమ సిద్ధాంతసారమును తెలపండి.
6. 'ఆంధ్రవైభవం' ఆధారంగా తెలుగు చరిత్రలో విశేషాలను వివరించండి.
7. 'వఱడు' నాటకం ఆధారంగా చిన్నయ్య వ్యక్తిత్వాన్ని వివరించండి.
8. "ఓ కృష్ణా! నీ కీర్తి హంసవలె ఆకాశ గంగయందు మునుగుచున్నది" – ఈ వాక్యములోని అలంకారాన్ని గుర్తించి సమన్వయం చేయండి.

**Part - B**

1. క్రిందివానిలో ఒకదానికి సమగ్ర వ్యాఖ్య రాయండి. 1×10=10 మార్కులు

   కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిం బొందరే
   వా రేరీ సిరి మూటగట్టుకొని పోవంజాలిరే భూమిపైఁ
   బే రైనం గలదే శిబిప్రముఖులం బ్రీతిన్ యశఃకాములై
   యీరే కోర్కులు వారలన్ మఱచిరే యి క్కాలమున్ భార్గవా!

   (లేదా)

కూరిమి గృష్ణరాయ నృప కుంజర చేరే గళింగ రాజ్య ల
క్ష్మీ రమణీలలామనిను మిన్నులు ముట్టిన మోహనాలతో
గారణమట్ల లక్ష్మి కసుగందని వేడుక గృష్ణరాయనిం
జేరున కాక వావిసెడ జెందునె సోదరుడైన రుద్రునిన్

2. 'వామనావతారం' ఆధారంగా బలిచక్రవర్తి దానగుణాన్ని నిరూపించండి.

(లేదా)

'శ్రీకృష్ణదేవరాయలు' పాఠ్యభాగంలో వర్ణింపబడిన రాయలవారి వంశచరిత్రను తెలపండి. 1×10=10

3. గౌతమనందుల ధర్మసంవాదాన్ని వివరించండి.

(లేదా)

రాయప్రోలువారు వర్ణించిన 'ఆంధ్రవైభవం' 1×10=10

4. 'వఱదు' నాటిక సమౌచిత్యం. 1×10=10

(లేదా)

'వఱదు' నాటకంలోని విభిన్న మనస్తత్వాలను కందిమళ్ళ సాంబశివరావుగారు ఏవిధంగా చిత్రించారు?

5. మత్తేభ పద్య లక్షణాలను సోదాహరణంగా వివరించండి.

(లేదా)

అర్థాలంకారాలంటే ఏమిటో తెలిపి, శ్లేషాలంకారాన్ని వివరించండి. 1×10=10